# తొలి వెలుగు

శనివారం,
23 అక్టోబర్ 2021

www.tolivelugu.com

హైదరాబాద్

తెలుగు డిజిటల్ న్యూస్‌పేపర్ (కాంప్లిమెంటరీ కాపీ)


### ఐపీఎల్..మరో స్టార్ టీం!



ముంబై,తొలివెలుగు:దేశంలో కాసుల వర్షం కురిపించేది ఏదైనా ఉందంటే వెంటనే అందరూ చెప్పే మాట ఐపీఎల్. ఐపీఎల్ లోకి మరో రెండు కొత్త జట్లు చేరనున్ననేపథ్యంలో ఓ వార్త బయట కొచ్చింది.రెండింటిలో ఒక జట్టు కోసం

**పూర్తి కథనం..** https://tolivelugu.com/




# గడీల్లో.. గోపి





హైదరాబాద్, తొలివెలుగు: ఐఏఎన్ఎస్–సీ ఓటర్ సర్వేతో టీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఆత్మరక్షణలో పడ్డారా..?గులాబీ గూటిలో ఇలాగే కొనసాగితే తమఫ్యూచర్ ఇక బేకారే అని భావిస్తున్నారా..?హుజూరాబాద్ ఉప ఎన్నిక ఫలితాల తర్వాత కారుకు మరో పంక్చర్ తప్పదా..? అంటే అవుననే అంటున్నారు రాజకీయ పరిశీలకులు. టీఆర్ఎస్‌పై ప్రజలు పీకలదాకా కోపంతో ఉన్నారని తేలడంతో కొందరు లీడర్లు దీప ముండగానే ఇల్లు చక్కదిద్దుకునే పనిలో పడ్డారని చెబుతున్నారు.టీఆర్ఎస్‌లో ప్రత్యేకంగా కొందరు సిట్టింగ్,మాజీ ఎమ్మెల్యేలు ఒక్కొక్కరుగా పక్కచూపులు చూస్తున్నారన్న మాటలు వినిపిస్తున్నాయి.దేశంలోనే కేసీఆర్ వరెస్ట్ సీఎం అని, జనం మార్పును

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

- **గులాబీ పార్టీలో గోడమీద..అటా ఇటా!**
- **వరస్ట్ సీఎం సర్వేతో జ్ఞానోదయం**
- **గుడ్ బై చెప్పేందుకు ప్రిపరేషన్**
- **ఛాన్స్ కోసం పక్కచూపులు**
- **నియోజకవర్గాల్లో సొంత సర్వేలు**
- **త్వరలో సారుకు పెద్ద షాక్ తప్పదా..?**

## కేంద్రమంత్రిపై దాడి?





హుజూరాబాద్, తొలివెలుగు: మాటల తూటాలు కాస్తా..చేయిచేసుకోవటం దాకా వెళ్లిపోయాయి.. హుజూరాబాద్ లో యుద్ధ వాతావరణమే అనుకుంటే..యుద్ధమే మొదలైంది.అదికూడా ఏకంగా కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి ర్యాలీలోనే టీఆర్ఎస్–బీజేపీ వర్గాల మధ్య ఘర్షణ చెలరేగటం హుజూరాబాద్ లో రాబోయే రోజుల్లో ఇంకా ఏం జరగనుందో కంటికి కడుతోంది. అటు..ఏకంగా కేంద్రమంత్రి కిషన్ రెడ్డిపైనే దాడికి పాల్పడటం అరాచకమనీ,తెలంగాణలో నియంతృత్వ పాలనకు నిదర్శనమనీ బీజేపీ చీఫ్ బండి సంజయ్ ఆగ్రహం వ్యక్తం చేశారు.కేంద్రమంత్రిపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు.పోలీసుల సమక్షంలో జరిగిన ఈ దాడిని చూస్తుంటే..తెలంగాణలో ప్రజాస్వామ్యం ఉందా అని బండి ఆవేదన వ్యక్తం చేశారు.కచ్చితంగా ఓడిపోతున్నాం అనేభయంతోనే టీఆర్ఎస్ తమపై దాడులకు పాల్పడుతోందని ఆయన ఆరోపించారు. అటు.. ఇల్లందకుంట మండలం సిరిసేడులో ఉద్రిక్తత నెలకొంది. టీఆర్ఎస్, బీజేపీ కార్యకర్తలు ఘర్షణతో ఒక్కసారిగా వాతావరణం వేడెక్కింది. అంతకు ముందు.. కేంద్రమంత్రి కిషన్ రెడ్డి, బీజేపీ అభ్యర్థి ఈటల రాజేందర్ ర్యాలీ నిర్వహిస్తుండగా..టీఆర్ఎస్ కార్యకర్తలు అడ్డుకున్నారు.దీంతో టెన్షన్ వాతావరణం ఏర్పడింది.ఇరు పార్టీల కార్యకర్తలు పరస్పరం

- **ప్రజాస్వామ్యమా.. నిజాం రాజ్యమా?**
- **ఓడిపోతున్నారనే: బండి**
- **ఖాకీల సమక్షంలోనే..!**

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## ప్రాణం..19వ అంతస్తులో!



ముంబై,తొలివెలుగు: మహారాష్ట్ర ముంబైలో విషాదం చోటు చేసుకుంది.లాల్ బాగ్ ప్రాంతంలోని ఓ అపార్ట్ మెంట్‌లో అగ్నిప్రమాదం చోటు చేసుకుంది.మంటలు భారీగా ఎగిసిపడ్డాయి. అయితే ఓ వ్యక్తి మంటల నుంచి బయటపడేందుకు ప్రయత్నిస్తూ కిందపడిపోయాడు.19వ అంతస్తులో చాలాసేపు వేలాడుతూ కనిపించాడు ఆ వ్యక్తి.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## స్మార్ట్‘పే’.. ఓట్ దే

**- హుజూరాబాద్‌లో స్మార్ట్ ఐడియా**
**- గప్ చుప్‌గా మనీ పంపిణీ**




హుజూరాబాద్,తొలివెలుగు: ఒకప్పుడు ఎన్నికలొస్తే కట్టలు కట్టలుగా.. కట్టల పాములు ఓటర్ల ఇళ్ల ముందు బుసలు కొట్టేవి.ఏ అర్ధరాత్రి వేళో గుట్టుగా తలుపు తట్టేవి.లక్షల రూపాయలు రోజూ పోలీసుల చేతికి చిక్కేవి. కానీ.. రానురాను ఆ సీన్లే కనిపించడం లేదు.టెక్నాలజీ పుణ్యమాని అక్రమాలు,పంపకాలు ఇప్పుడు స్మార్ట్‌గా

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## దీక్ష విరమణ



అమరావతి,తొలివెలుగు: వైసీపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా,ప్రభుత్వ ఉగ్రవాదంపై పోరు పేరుతో టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు చేపట్టిన 36గంటల దీక్ష ముగిసింది.టీడీపీ మహిళా నేతలు చంద్రబాబుకు నిమ్మరసం ఇచ్చి దీక్ష విరమింపజేశారు. అంతకు ముందు చంద్రబాబు జగన్ సర్కార్ పై విరుచుకుపడ్డారు. టీడీపీ ఆఫీస్ పై దాడి ఎక్కడో అడివిలోనో,మారుమూల ప్రాంతంలోనో జరగలేదన్నారు చంద్రబాబు.డీజీపీ కార్యాలయానికి దగ్గర్లోనే జరిగిందని తెలిపారు. వైసీపీ పాలన ఎంత అరాచకంగా ఉందో రాష్ట్ర ప్రజలందరికీ అర్థం కావాల్సిన పరిస్థితి ఉందన్నారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## జోక్యం చేసుకోం..



హైదరాబాద్,తొలివెలుగు:ఇంటర్ పరీక్షలపై తెలంగాణ హైకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది.ఈ విషయంలో జోక్యం చేసుకోబోమని స్పష్టం చేసింది.ఇంటర్ ఫస్టియర్ పరీక్షలు రద్దు చేయాలని తల్లిదండ్రుల సంఘం పిటిషన్ వేసిన సంగతి తెలిసిందే.ప్రమోట్ అయిన విద్యార్థులకు పరీక్షలు నిర్వహించకుండా చూడాలని కోర్టును కోరారు పిటిషనర్.విచారణ జరిపిన న్యాయస్థానం..25 నుంచి పరీక్షలు ఉంటే ఇప్పుడు పిటిషన్ వేస్తే ఎలా అని ప్రశ్నించింది.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## అంతా మీరే చేశారు!



హుజూరాబాద్,తొలివెలుగు: బూజునూర్‌లో ఎన్నికల ప్రచారం నిర్వహించిన కేంద్రమంత్రి కిషన్ రెడ్డి..అబద్ధం ముందు పుట్టి కేసీఆర్ తర్వాత పుట్టారని విమర్శించారు. కిషన్‌రెడ్డి వ్యాఖ్యలపై స్పందించిన మంత్రి హరీష్ రావు కౌంటర్ ఎటాక్ చేశారు.కిషన్‌రెడ్డి వ్యాఖ్యలు ప్రజాస్వామ్యాన్ని అవమానపరచడమేనన్నారు. ఏడేళ్లుగా టీఆర్ఎస్ మోసం చేస్తోందని అనడం ఆత్మవంచనే అన్నఆయన.. పెట్రోల్,డీజిల్, గ్యాస్ ధరలను కేంద్రం భారీగా పెంచిందని విమర్శించారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## దండుపాళ్యం బ్యాచ్‌తో జాగ్రత్త

హుజూరాబాద్,తొలివెలుగు: హుజూరాబాద్ ఉప ఎన్నికలో టీఆర్ఎస్ కు డిపాజిట్ కూడా రాదన్నారు బీజేపీరాష్ట్రఅధ్యక్షుడు బండి సంజయ్. కమలాపూర్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్నారాయన.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## వెన్నుపోటుపై సినిమా?

హైదరాబాద్,తొలివెలుగు: సంచలన డైరెక్టర్ రాంగోపాల్ వర్మకొండా దంపతుల జీవితం ఆధారంగా ఒక సినిమాను తెరకెక్కించడానికి సిద్ధమయ్యారు.ఇటీవలే ఈ సినిమా ప్రారంభోత్సవం కూడా జరిగింది.అయితే వర్మ పేరుతో ఓట్వీట్ సోషల్ మీడియాలోవైరల్ అవు తోంది. అందులో ఏం ఉందంటే..నాకెందుకో కేసిఆర్‌కు ఈటెల రాజేందర్ వెన్నుపోటు,అలాగే ఎన్టీఆర్ కు చంద్రబాబు వెన్నుపోటు సేమ్ అనిపించింది.అయితే.. అసలు విషయం ఏంటంటే!

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# అడవి బిడ్డలంటే అలుసా.. సారూ!

- **గిరిజన బిడ్డల గోస**
- **అనేక గ్రామాల్లో మౌలిక వసతుల లేమి**
- **కొన్నిరంగాలపైనే కేసీఆర్ ధ్యాస**
- **కేంద్ర సర్వేతో బయటపడ్డ నిజాలు**
- **అన్నింటా అడవి బిడ్డల అభివృద్ధి ఎప్పుడు..?**



ఢిల్లీ, తొలివెలుగు: రాష్ట్రం అభివృద్ధి బాటలో పయనిస్తోంది.. గ్రామాలు, పట్టణాలు,నగరాలు..మారుమూల పల్లెలు ఇలా అన్నీ బంగారు తెలంగాణలో భాగంగా మారుతున్నాయి.. ఇవన్నీ టీఆర్ఎస్ నేతలు ఎప్పుడూ చెబుతుండేవే. కానీ.. వారు చెప్పేవాటికి జరుగుతున్న దానికి ఎలాంటి పొంతన ఉండడం లేదనేది తరచూ బయట పడుతూనే ఉంది.తాజాగా కేంద్ర గిరిజన మంత్రిత్వ శాఖ నివేదికతో మరోసారి అది రుజువైంది.చాలా గ్రామాల్లో కనీస మౌలిక వసతులు కూడా ఉండడం లేదని తేలింది. కేంద్ర గిరిజన వ్యవహారాల మంత్రిత్వ శాఖ తాజాగా తెలంగాణలో ఓ అధ్యయనంచేసింది.ఉమ్మడి9జిల్లాల్లో దాదాపు 1,663 గిరిజన గ్రామాల్లో సర్వే నిర్వహించింది.ఏడు కీలకమైన కోణాల్లో విశ్లేషించి

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## 7కోట్లు.. క్షణంలో!

ముంబై,తొలివెలుగు:

కౌన్ బనేగా కరోడ్‌పతి 13వ సీజన్ లో 15 ప్రశ్నలకు చకాచక సమాధానాలు చెప్పి కోటి గెలుచుకున్న మధ్యప్రదేశ్ యువకుడు సాహిల్ అహిర్‌వార్‌ను దురదృష్టం వెంటాడింది. ఎంతో ఉత్కంఠ సాగిన ఎపిసోడ్‌లో 16 ప్రశ్నకు సమాధానం చెప్పడంలో సాహిల్ విఫలమయ్యాడ.దీంతో రూ. 7 కోట్లు గెలుచుకునే అవకాశాన్ని కోల్పోయాడు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

తొలి వెలుగు www.tolivelugu.com



## అందరూ ఆహ్వానితులే!

హైదరాబాద్,తొలివెలుగు:స్వాతంత్య్రం వచ్చి75ఏళ్ళు పూర్తిచేసు కుంటున్నసందర్భంగా భారత ప్రభుత్వఆజాదీ కా అమృత్ మహో త్సవ్ పేరిట ఉత్సవాలకు పిలుపునిచ్చింది.. అందులోభాగం గా సికింద్రాబాద్ కంటోన్మెంట్‌లో ఈ నెల24న ఆదివారం నాడు 4కే మారథాన్ రన్‌ను నిర్వహించనున్నట్లు కంటోన్మెంట్ బోర్డు ముఖ్య కార్యనిర్వహణాధికారి అజిత్ రెడ్డి తెలిపారు.బోర్డు కార్యాలయంలో అధికారులతో కలిసి సమావేశాన్ని ఏర్పాటు చేసిన సీఈఓ అజిత్ రెడ్డి రన్ కు సంబంధించిన టీ షర్ట్ లను,టోపీలను రిలీజ్ చేశారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## ఆశలు ఆవిరి..ఆఖరికి చెరువులో!

హైదరాబాద్,తొలివెలుగు:హైదరాబాద్ శివారు హైదర్‌గూడలో అదృశ్యమైన ఆరేళ్ల బాలుడు అన్వేష్ కథ విషాదాంతమే అయింది. ఆలస్యమైనా తిరిగి వస్తాడనుకున్నకుమారుడు విగతజీవిగా మారడం తో అతని తల్లిదండ్రులు బోరున విలపిస్తున్నారు. ప్రమాదవ శాత్తు అన్వేష్ చెరువులో పడిపోయి ఉంటాడని పోలీసులు భావిస్తున్నారు. హైదర్‌గూడలోని సిరిమల్లె కాలనీకి చెందిన అన్వేష్ గురువారం మధ్యాహ్నం నుంచి కనిపించకుండాపోయాడు.సాయంత్ర వరకు చూసిన తల్లిదండ్రులు ఎంతకీ తిరిగిరాకపోవడంతో చుట్టుపక్కల వెతికి చూశారు.కానీ ప్రయోజనం లేకుండాపోవడంతో పోలీసులకు ఫిర్యాదు చేశారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## పైలెట్ కే 10లక్షల టోపీ

హైదరాబాద్,తొలివెలుగు: ఇటీవల కాలంలో సైబర్ మోసగాళ్లు రెచ్చిపోతున్నారు.పేద,ధనిక అని సంబంధం లేకుండా మోసాలకు పాల్పడుతున్నారు.తాజాగా ఎయిర్ ఇండియా పైలెట్‌ని మోసం చేశారు సైబర్ నేరగాళ్లు.కెవైసి అప్డేట్ పేరుతో 10.30 లక్షలు కాజేశారు.శంషాబాద్ ఎయిర్ పోర్ట్ లో,ఎయిర్ ఇండియా పైలెట్ గా ప్రభాకర్ రావు పని చేస్తున్నారు.అయితే ఓగుర్తు తెలియని నెంబర్ తో ప్రభాకర్ రావుకు ఫోన్ కాల్ వచ్చింది.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## నేనున్నాను: నారాయణ

మంగళగిరి,తొలివెలుగు:టీడీపీ ఆఫీస్‌పై దాడికి నిరసనగా చంద్ర బాబు దీక్ష రెండోరోజు కొనసాగుతోంది. ఈ క్రమంలోనే సీపీఐ నేత నారాయణ..చంద్రబాబుకు ఫోన్ చేశారు.దీక్షకు సంఘీభావం తెలియజేశారు.చిత్తూరు జిల్లాలో ఉన్నానని..వేరే పనుల్లో బిజీగా ఉండడం వల్ల నేరుగా రాలేకపోయానని చంద్రబాబుకి వివరించారు నారాయణ.ఈసందర్భంగా ఆంధ్రప్రదేశ్‌లో ప్రజాస్వామ్యం ప్రమాదం లో పడిందని అన్నారు.అందరం కలిసి పని చేద్దామని చెప్పారు.

## కాపు నేత సీఎం కావాలి

తూర్పుగోదావరి,తొలివెలుగు: సభ్యత లేకుండా మంత్రులు బూతులు మాట్లాడడం ఏంటి..?ప్రస్తుతం ఆంధ్రప్రదేశ్ లో ఏం జరుగుతుందో అర్థం కావడం లేదు.రాష్ట్రానికి కాపు సామాజిక వర్గం నేత ముఖ్య మంత్రి కావాలంటూ కాంగ్రెస్ అధికార ప్రతినిధి చింతా మోహన్ డిమాండ్ చేశారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నోవిలువైన వ్యాక్సిన్ లు వేసినా ఏనాడూ డప్పు కొట్టుకోలేదు.100 కోట్ల వ్యాక్సిన్ వేసి ప్రధాని గొప్పలు చెప్పుకోవడం సబబు కాదన్నారు. ప్రధాని స్నేహితుడి పోర్టులో హెరాయిన్ పెద్ద ఎత్తున దొరికినా చర్యలు లేవు.ఇండియా ఫర్ సేల్‌గా మోడీ పనిచేస్తున్నారని విమర్శించారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## ఇది అరాచకం కాదా..!

విజయవాడ,తొలివెలుగు:ఆంధ్రప్రదేశ్ లో అరాచక పాలన సాగుతోందన్నారు మాజీ మంత్రి దేవినేని ఉమ.జగన్ రెడ్డికి డీజీపీ సాగిల పడ్డారని ఆరోపించారు.ఇప్పటికే ఆయన ఐదు సార్లు కోర్టు మెట్లెక్కారని..ఏపీలో రాష్ట్రపతి పాలన విధించాలని డిమాండ్ చేశారు.ఈ అవినీతి పాలనపై సీబీఐ విచారణ చేయాలన్నారు.జగన్ రెడ్డి పాలనలో అరాచకత్వం రాజ్యమేలుతోందని విమర్శించారు. ముమ్మాటికీ టీడీపీ తిరిగి అధికారంలోకి వస్తుందన్నఉమ, అందరినీ ప్రజాస్వామ్య పద్ధతిలో తరిమి కొడతామని హెచ్చరించారు.మంత్రులు బరితెగించి బూతులు మాట్లాడుతున్నారని..11 సీబీఐ,6 ఈడీ,18 కేసుల్లో ముద్దాయిగా ఉన్నజగన్ పాలనలో ఇంతకన్నాఏం ఆశించగల మని సెటైర్లు వేశారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## చమురు మంటలు.. డే 3

ఢిల్లీ,తొలివెలుగు:దేశంలో చమురు మంటలు ఎగిసిపడుతూనే ఉన్నాయి.వరుసగా మూడో రోజూ మార్కెటింగ్ కంపెనీలు బాదేశాయి. రోజువారీ సమీక్షలో పెట్రోల్,డీజిల్‌పై మరో 35 పైసల చొప్పున వడ్డించాయి.ఫలితంగా దేశంలో పెట్రోల్,డీజిల్ ధరలు సరికొత్త రికార్డు స్థాయికి చేరాయి.తాజా పెంపుతో దేశ రాజధాని ఢిల్లీలో లీటరు పెట్రోల్ ధర రూ.106.89కి పెరిగింది.డీజిల్ ధర రూ.95.62 కు చేరింది.ఆర్థిక రాజధాని ముంబైలో పెట్రోల్ రూ.112.78 పలుకుతుండగా..డీజిల్ రూ.103.36కు చేరింది. హైదరాబాద్‌లోనూ వినియోగదారులపై ధరల భారం పడింది. నగరంలో లీటర్ పెట్రోల్ ధర రూ.111.18..డీజిల్ రూ.104.32గా ఉంది.

## బంగారం..ఆకాశం వైపు!

హైదరాబాద్,తొలివెలుగు:ఇండియాలో మళ్ళీ బంగారం రేటు పెరిగింది.ప్రస్తుతం ఉన్న ధరల ప్రకారం హైదరాబాద్ బులియన్ మార్కెట్ లో 22 క్యారెట్ల హో10 గ్రాముల బంగారం ధర రూ.100 పెరిగి రూ.44,550 కి చేరింది.24 క్యారెట్ల 10 గ్రాముల బంగారం రూ.110 పెరిగి రూ.48, 600కి చేరింది.మరోవైపు వెండి ధర కూడా పెరిగింది. కిలో వెండి ధర రూ. 1500 పెరిగి రూ.70,200 కు చేరుకుంది.

# గుండెల్లో గంటలు.. గులాబీలకు క్లాసులు

హైదరాబాద్,తొలివెలుగు:





టీఆర్ఎస్ అధినేత కేసీఆర్ ఫ్యూచర్‌పై టెన్షన్ పడుతున్నారా? వరుస సర్వేలు..ప్రతికూల ఫలితా లు ఆయన్ను కూడా ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయా?అంటే అవుననే అంటున్నాయితాజా పరిణామాలు. మంత్రులు,టీఆర్ఎస్ ఎమ్మెల్యేలకు ఉన్నఫళంగా ట్రైనింగ్ క్లాసులు నిర్వహించాలని పార్టీ హైకమాండ్ భావిస్తుండటం ఇందుకు మరింత బలాన్నిస్తోంది. టీఆర్ఎస్ ప్లీనరీ ముగిసిన వెంటనే ఎమ్మెల్యేలకు శిక్షణా సమావేశాలను నిర్వహించా లని ఆ పార్టీ యోచిస్తోంది.వరుసగా రెండుసార్లుఅధికారంలోకి రావడం తో చాలా మంది నేతలపై సహజంగానే తీవ్ర వ్యతిరేకత ఏర్పడిందని అధిష్టానం గుర్తించింది. ఇక పార్టీ అంతర్గత సర్వేల్లో నూ మంత్రులు,పలువురు ఎమ్మెల్యేల పట్ల ప్రజలు తీవ్ర అసంతృప్తిగా ఉన్నట్లుగా తెలిసింది. ముఖ్యంగా ఒకటి లేదా రెండు సార్లు గెలిచినవారు డేంజర్ జోన్‌లో ఉన్నట్టుగా పార్టీ గుర్తించింది. ప్రభుత్వానికి మిగిలి ఉన్న మరో రెండు సంవత్సరాలలో ప్రజలతో మెరుగైన సంబంధాన్ని ఎలా ఏర్పరచుకోవాలో వారికి శిక్షణ ఇవ్వాలని భావిస్తోంది. 2023 అసెంబ్లీ ఎన్నికల్లో వారి గెలుపు అవకాశాలను పెంచాలని

- కారుపార్టీలో హుజూరాబాద్ టెన్షన్
- 2023 టార్గెట్ గా పింక్ స్కూల్ ఆఫ్ ఎక్సలెన్స్!
- ప్రజా వ్యతిరేకత పోగొట్టుకోవటం ఎలా?
- జనంతో సత్సంబంధాల కోసం శిక్షణ
- సర్వే ఫలితాల దెబ్బకు..కారుకు రిపేర్లు

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## ఒకే స్పాట్.. 9మంది మృతి!




చండీగఢ్, తొలివెలుగు:

హర్యానాలోని ఝజ్జర్ లో ఘోర రోడ్డు ప్రమాదం జరిగింది.బహదూర్ ఘర్ పట్టణం సమీపంలోని ఎక్స్ ప్రెస్‌వేపై ఆగి ఉన్న కారును వెనుకనుంచి ఓ ట్రక్కు ఢీకొట్టింది.దీంతో వేగంగా ముందుకు వెళ్లిన కారు మరో ట్రక్కును ఢీకొంది.ఈ ప్రమా దంలో 8 మంది మృతిచెందారు.ముగ్గురు తీవ్రంగా గాయపడ్డారు. మృతులంతా ఒకే కుటుంబానికి చెందినవారిగా పోలీసులు గుర్తిం చారు. రాజస్థాన్ నుంచి ఉత్తరప్రదేశ్ వెళ్తుండగా ఈ ప్రమాదం జరిగిందని తెలిపారు.మృతుల్లో ముగ్గురు మహిళలు,ఓ చిన్నారి ఉన్నారు.గాయపడ్డ వారిని ఆసుపత్రికి తరలించారు.ప్రమాద సమయం లో కారులో 11 మంది ఉన్నారు. మరోవైపు యాక్సిడెంట్ విషయం తెలిసి ఏదురుగుతో వెళ్తున్న మరో కారు ఘటనాస్థలంలో ఆగింది. కానీ..అదే సమయంలో వెనుక నుండి ఓ ట్రక్కు ఢీకొట్టింది.ఈ ప్రమాదంలో ఒకరు అక్కడికక్కడే మరణించగా.. మిగిలిన ఆరుగురు గాయపడ్డారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## దళిత బంధు ఈటల పుణ్యమే

హుజూరాబాద్, తొలివెలుగు:

ఈటల రాజేందర్ వల్లే దళిత బంధు వచ్చిందన్నారు కేంద్రమంత్రి కిషన్ రెడ్డి.అందుకే ఈ పథకానికి ఆయన పేరు పెట్టాలని డిమాండ్ చేశారు.బూజునూర్‌లో ఎన్నికల ప్రచారంలో పాల్గొన్న ఆయన.. టీఆర్ఎస్ సర్కార్ పై విరుచుకుపడ్డారు.అబద్ధం ముందు పుట్టి.. కేసీఆర్ తర్వాత పుట్టారని విమర్శించారు కిషన్ రెడ్డి.ఏడేళ్లుగా తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నారని మండిపడ్డారు.కేవలం డబ్బును మాత్రమే నమ్ముకుని కేసీఆర్ ఎన్నికలకు వెళ్తున్నారని ఆరోపించారు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# దటీజ్ భారత్..

ఢిల్లీ,తొలివెలుగు:



వ్యాక్సినేషన్ వంద కోట్ల మైలురాయిని అధిగ మించడంపై ప్రధాని మోదీ హర్షం వ్యక్తం చేశారు. జాతిను ద్దేశించి ప్రసంగించిన ఆయన..ఈ విజయం దేశంలోని ప్రతి పౌరుడికీ చెందుతుందని అన్నారు.ఈ ఘనత సాధించడంలో భాగస్వాములైన దేశ ప్రజలను అభినందిస్తున్నట్టు చెప్పారు.100 కోట్ల టీకాలు కేవలం ఒక సంఖ్య కాదని.. దేశ చరిత్రలో కొత్త అధ్యాయం అని అభివర్ణించారు. ఎంతటి కఠినమైన లక్ష్యాన్ని అయినా దేశం విజయవంతంగా సాధించగలదనే దానికి ఇదో నిదర్శనం అని చెప్పారు.లక్ష్యాల చేరుకోవడం కోసం దేశం తీవ్రంగా కృషి చేస్తుందని ఉద్ఘటించారు. వ్యాక్సినేషన్‌పై తొలినాళ్లలో అనేక భయాందోళనలు వ్యక్తం అయ్యాయని, వందకోట్లకుపైగా ప్రజలకు ఎలా వ్యాక్సిన్లు ఇస్తారన్న విమర్శలు వినిపించాయని గుర్తు చేశారు.సబ్‌కా సాథ్, సబ్‌కా వికాస్,సబ్‌కా విశ్వాస్,సబ్‌కా ప్రయాస్‌కు వ్యాక్సినేషన్ ఓ సజీవ

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## మత్తులో మలుపులు





ముంబై,తొలివెలుగు: ముంబై డ్రగ్స్ కేసు వ్యవహారం రోజుకో మలుపు తిరుగుతోంది.ఇప్పటికే డ్రగ్స్ కేసులో బాలీవుడ్ బాద్ షా షారుక్ ఖాన్ కొడుకు ఆర్యన్ ఖాన్ ను అరెస్ట్ చేశారు.ప్రస్తుతం ఆర్యన్ ఖాన్ రిమాండ్ లో ఉన్నారు.అయితే ఆర్యన్ ఖాన్ సెల్ ఫోన్ సీజ్ చేసిన అధికారులు కీలక ఆధారాలను సేకరించారు.హీరోయిన్ అనన్య పాండే,ఆర్యన్ ఖాన్ ల చాటింగ్ ను కూడా బయటకు తీసుకొచ్చారు. ఈ నేపథ్యంలోనే ఆమెను ఎన్సీబీ అధికారులు విచారించడం స్టార్ట్ చేశారు.ఇక నేడు రెండో రోజు కూడా ఎన్సీబీ విచారణకు హాజరైంది అనన్య పాండే.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

## రాజమండ్రి జైలుకు పట్టాభి

రాజమండ్రి,తొలివెలుగు:

టీడీపీ అధికార ప్రతినిధి పట్టాభిని రాజమండ్రి సెంట్రల్ జైలుకు తరలించారు.నిన్నటి దయం వైద్య పరీక్షలు నిర్వహించి తీసుకెళ్లారు పోలీసులు.ఏపీ సీఎం జగన్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన కేసులో ఆయనకు న్యాయస్థానం 14 రోజుల రిమాండ్ విధించింది.బుధవారం రాత్రి విజయవాడలోని ఆయన నివాసంలో పట్టాభిని అరెస్ట్ చేశారు పోలీసులు.

**పూర్తి కథనం..** https://tolivelugu.com/

# బాలికలు..మళ్లీ బడిని చూడట్లే!

ఢిల్లీ,తొలివెలుగు:





కరోనా మహమ్మారి శారీరక సమస్యలనే కాదు.. దేశంలో సామాజిక రుగ్మతలను కూడా తిరగబెడుతోంది.ఏడాదిన్నర కాలంగా చాపకింద నీరులా దేశాన్ని ఓప్రమాదం వెంటాడుతోంది. మధ్య,దిగువ తరగతి కుటుంబాల్లో ఆడపిల్లలు మళ్లీ ప్రమాదం లో పడుతున్నారు.లాక్‌డౌన్ కారణంగా ఉపాధి కోల్పోయిన తల్లిదండ్రులు కుటుంబభారాన్ని మోయలేక వారి భవిష్యత్‌ని చేజేతులా పాడుచేస్తున్నారు. 35 లక్షల మంది బాలికలు బడులకు దూరం! కరోనా తర్వాత ఆర్థికం గా కోలుకోకపోవడంతో..చాలా పేదకుటుంబాల్లో తల్లిదండ్రులు ఆడపిల్లలని బడికి పంపించడం మానిపించేస్తున్నారు.కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ ప్రకారం.. దేశంలో ప్రస్తుతం 35లక్షల మంది బాలికలు స్కూళ్లకు వెళ్లడమే లేదు. ఇందులో కరోనా మహమ్మారి సమయంలో చదువు మానేసిన వారేఅధికంగాఉన్నారని అంచనా. ఈ 35 లక్షల లెక్క కూడా ప్రాథమిక అంచనా మాత్రమే. జనవరి నుంచి అక్టోబర్ మొదటి వారం మధ్య సేకరించిన వివరాలే ఇందులో ఉన్నాయి.ప్రస్తుతం ఈ ప్రక్రియ ఇంకా కొనసాగుతుండటంతో.. బాలికల డ్రాపౌట్ సంఖ్య మరింత పెరగొచ్చని నిపుణులు అభిప్రాయపడుతున్నారు.

- బాలికలపై కరోనా పంజా !
- ఆర్థిక సమస్యలతో బడికి దూరం
- ఏడాదిన్నరగా పెరిగిన డ్రాపౌట్ లు
- పేరెంట్స్ ఉపాధి కోల్పోవటమే కారణం
- లైంగిక వేధింపులు పెరిగే ఛాన్స్!

**పూర్తి కథనం..** https://tolivelugu.com/